శ్రీ హనుమత్ దండకము

Sl.No. 790

[illegible] NO. 9314

ఓం

శ్రీ పరబ్రహ్మణేనమః

శ్రీ హనుమంత దండకము.

శ్రీమద్ మహా అంజనీగర్భసంభూత సద్ధైర్య
చాత్ర సర్వాసురవ్రాతసంగ్రామనిర్వాపకా కృష్ణ
వర్త్మానుజా సర్వభూతౌఘ రాజసురశ్రేష్ఠ తేజా తవా
క్షేమచారిత్రముల్ గొంత నేజెప్పగా బూనితిన్ గాని
నిన్ స్తోత్రముల్ జాయ నీరూపువర్ణించ నేనెంత
వాడన్ దయన్ జూడుమో యాంజనేయా అరుణ్యాం
శసంజాతుడౌ రాముడా కీశవ్రాతంబు నల్ దిక్కులన్
సీత నన్వేషముల్ జాయగా బంపి యందున్ మహా
ధైర్యవంతున్ సుమస్వాంతునిన్ గాంచి స్వాంత బు
నన్ సంతసంబొంది నీవల్ల కార్యంబు సఫలంబు
యౌనంచు నంగుళ్యరత్నంబు చిహ్నంబుగా నీయ

చేతంబునఁ మోదముఁజెంది శ్రీరామధ్యానం
బునే జేయుచుఁ బెక్కుగహనంబులఁ బెక్కు గో
త్రంబులఁ దాటి యందొదు సీతామహాదేవి యు
న్నట్టి లంకాపురీమార్గముఁ గానక వాక్కచోటఁ
విచారించుచున్నంత సంపాతి యను పక్షి నీవద్ద
కేతెంచి దశకంఠువాసంబునై వెలయు లంకాపురీ
మార్గముఁ రాక్షసవ్రాతఘోరత్వముఁ సీతయు
న్నట్టిచోటున్ విచారించి జెప్పంగ స్వాంతంబునన్
సంతసంబొంది నీవంతటఁ లవణవారాశిపజ్జన్ మహా
భీమ తేజంబునఁ మేఘముల్ బెదర నిర్ఘోషము
జేసి త్వజ్ఞక్షకుడై స్పర్శనుఁ దోడుగా గొంచు నీవ్వ
డలి వారాశి మధ్యంబునందున్న యాలంకసాళంబు
పరికించి హాశ్చర్యముఁ జెంది ద్వారంబునందుఁ
మహాదేవ బృందారకస్తోమముఁ భీతినొందించు
బీభత్సరూపంబుతో నున్న యాలంకిణిఁ గాంచి
స్వాంతంబునఁ భీతిలేకుండ వాలంబునఁ జుట్టి కొలది

బడంగొట్టి యాలంకలోఁ జొచ్చి చాలఁ విలాపించు
సీతామహాదేవినిఁ గాంచి హృత్పద్మమందుఁ మ
హానందమునఁ జెంది శ్రీరాము యుంగరంబు చిహ్నం
బుగా నీయ నాజానకీదేవియును హర్షమునఁ జెంది
నిజమనస్యంబు సర్వంబు తా జెప్పి మాణిక్యమొం
డివ్వ చిహ్నంబుగాఁ గొంచు నీవ్వచ్చుచుండంగ నం
దున్న రాత్రించరుల్ నీదురాకం తెయును రాజుతో
జెప్ప నారావణుండప్పాల కోపంబునను నీదు వాలం
బునను గొన్ని చేలంబులను జుట్టి తైలంబునను తొట్టి
వైశ్వానరునిచే బంపంగ నీయప్ప తోడ్పాటుతో
రాజసౌధంబులను వీధిసౌధంబులను సర్వభవనంబు
లను దైత్యసంఘంబులను గాల్చి సముద్రంబునను
అగ్ని చల్లార్చి యాసంద్రమును దాటి గహ
నంబులను దాటి శ్రీరామునిఁ జేరి సాష్టాంగ
దండప్రణామంబులర్పించి సీతావియోగంబు చారి
త్రమును లంకదహనంబును జెప్పి మాణిక్యము

న్నివు చిహ్నంబుగానీయ ప్రాంతంబునఁ రాము
డత్యంత సంతోషముఁ జెంద నీవంతటఁ కీశ్వరా
తంబులఁ స్తోమస్తోమంబులై రాముతో
సంద్రంబు దరిజేరి శ్రీయంగదాజాంబవరథాదు
ల్లఁ మహాశైలముల్ వేగవారాశియందుంచ యో
శైలముల్ గానరాకున్న శ్రీరాముడాశ్చర్యముఁ జెంది
ప్రాంతంబునఁ యగ్నిస్తోత్రంబుగావింప బ్రత్యక్షుడై
బట్టి హేరామ యీవారధిఁ గట్టకీశాళిచేగాదుగా
నఁ మహాదివ్యతేజుండు లోకోపకారుండు శ్రీరామ
దేవాశ్రమస్థానవాసుండు మయబ్రహ్మపుత్రుండు శిల
విశ్వబ్రహ్మాఖ్యుడీవారధిఁ గట్టఁగానోపునఁ రాముడా
నందముఁ జెంది శ్రీరామదేవాశ్రమస్థానముఁ
సద్రూపుడౌ శ్రీనలబ్రహ్మముఁ స్తోత్రముఁ జే
యానిర్వికారుండు దీర్ఘాయురస్తంచు దీవించి శ్రీ
ముతో గూడి సంద్రంబు దరిజేరి వారాశికిఁ
వుఁ గట్టి యాదైత్యనాథుండు నౌ రావణబ్రహ్మ

పట్నముఁ జేరి సర్వ మాత్యావాశ్రితముఁ ప్తోత్ర
ముఁ జాయ శ్రీరామ పట్టాభిషేకంబు గావిం
చ బృందారకుల్ కుసుమ వర్షంబు గురియింప
నానందముఁ జెందితో యట్టి శ్రీరామ భక్తుం
డవో లోకపూజ్యుండవో యాంజనేయా ప్రశస్తుం బు
నై వెలయు చుండూర్ ప్రవత్యాంజనేయ భవత్కృ
స్తుతా వీరమల్ చంద్రశేఖరాఖ్యునిఁ దయఁ
జూచు మోదాంజనేయా ప్రమోదాంజనేయా
తవత్సుచారిత్ర మైవెలయు దండకంబవ్వరేనిఁ
మదిఁ జాల సంప్రీతులై వ్రాసినఁ జదివినఁ నీ
చరిత్రంబు లాలించినఁ శాకినీ ఢాకినీ భూత
సందోహ భేతాళముల్ గానగారావు రామాం
జనేయా ప్రసన్నాంజనేయా భజే వాయుపుత్ర
భజే భీమగాత్ర భజే భానుతేజ నమస్తే నమస్తే నమః

శ్రీ హనుమంతదండకము సంపూర్ణము.



కీశసంఘంబులుఁ గెరలంబొప్పగా వెడల నారావ
ణుం డుగ్రుడై బ్రహ్మవిష్ణీశఇంద్రాద్యబృందారకుల్
భీతినొందంగ సంగ్రామముఁ జేయఁగా వెడల శ్రీరా
ముడున్నిపు ప్రతియాగ్నిబోలెఁ మహాభీమరూపం
బుతో యుద్ధముఁ జాయగా వెడలి సంగ్రామరంగం
బునందుఁ మహాశౌర్యవంతుండునౌ రావణుం డం
వగొ వెంటియుఁ బుట్టిచుండంగ శ్రీరాముడాశ్చ
ర్యముఁ జెంద నారావణుజుండు యట్లురప్పవం
టకుఁ హేతువుఁ జెప్ప యాపూర్వపీయూ
శలశింబు వైశ్వానరాస్త్రంబుచే ధ్వంస
ంజేసె నాకొక్క బాణంబు నాకొక్క
టయుఁ ద్రుంచుచుఁ యట్లు దశశిరస్సముల్
రబృందారకుల్ శాతముఁ జెంది సుమవృష్టి
గురియింప శ్రీరాముడుఁ సర్వ కపిసేనలుఁ
[illegible] యాజానకీదేవితోడఁ మహాసంభ్రమం బొప్ప
[illegible]ంబు సత్యంబునై వెలయు నాయయోధ్యా

బ్రహ్మచారులకు వివాహములు
భూవసతులేర్పరచి నాచంద్రతా
నిలుపుకొనెను. ఇట్లనేక విధము
లుగ ధర్మాత్ముడై దేవముని కార్యవిం
[illegible] ధనధాన్య పాలితుండై [illegible]
[illegible] నేవించు [illegible]
[illegible] నేను
[illegible] ననే
యుండి [illegible]
ముండెను. [illegible]
కలైశ్వర్యము [illegible] నంచి
శ్వరసన్నిధిని [illegible] నుండును.


మొదటిభాగము సంపూర్ణము

❦

18

శ్రీ శారదాంబాయైనమః.

చేబియ్యం జోగయ్యగారి జీవితచరిత్రము.





ఇది

బాలకవి యనమండ్ర కృష్ణారావుగారిచే

వ్రాయబడినది.

దీని వెల 0—0—6.

రైతు ప్రెస్, తెనాలి.

మావద్ద [illegible] సిద్ధముగాయున్న పుస్తకములు.

[illegible] (స ల) 0–8–0.

[illegible] 0–0–6.

వలయువారు:— మనో [illegible] ప్రె [illegible] రావు,

[illegible] రాము

చి [illegible] పోష్టు

గుం[illegible] తాలూకా

అని వ్రాయవలెను.

శ్రీ సాంబాయనమః

శేకూరు గ్రామము గుంటూరునగరమున కు పదమైళ్ల దూరమున [illegible] దేశమందున్నది. శేకూరునకు పూర్వ [illegible] వ్వున తెనాలి పట్టణము గలదు. [illegible] [illegible] శ్రేష్ఠమైన కూనలింగమేశ్వ [illegible] గలదు. ఉత్తరమున [illegible] మొక్క [illegible] గలదు. దీనిక్కి మూడు [illegible] జన [illegible] మంచి తటాకములుగలవు. [illegible] లవిలు వగల మాగాణి భూమియున్నందున ధనికులైన రై తులుండుటవలన వేలుచెప్పనక్కర [illegible] పలకము గుచున్నది. స్త్రీ పురుషాదులందరు, విద్యాజ్ఞా నము కలవారని, నూహించుటకు, కాశీ మొద లు రామేశ్వరము వరకును మధ్యదేశముల యం

దుండు విద్వాంసులిక్కడి కేతెంచి ప్రసంగించు టయేసాక్షి. మాశెకూరులో పూర్వులచే ప్రతిష్ఠింపబడిన శ్రీ సోమేశ్వరస్వామివారి గర్భాలయముగలదు. స్వామివారికెన్నడును, యభిషేకాదిగాగల పూజ లేకారణమున నో మానుకొని దేవాలయమును మాటమరచిరి. ఇట్లుకొంతకాలము గడచిన పిమ్మట, సోమేశ్వరస్వామివారు, తమప్రియభక్తుడైన చేబియ్యాంగయ్యగారికి, ఒకనాటిరాత్రి స్వప్నమున సాక్షాత్కరించి; భక్తాగ్రేసరా! లెమ్ము. లెమ్ము. నన్నుమరచి నిద్రించుచుంటివా! మాశావిభాగానను పునఃప్రతిష్ఠింపచేసి, పూజాపునస్కారములు జరుపుచుండుము. నీవు సకల భోగభాగ్యములతో దులదూగుచు, అద్యంతమున, నాసన్నిధిసకైలాసమున నుండగల

వని యదృశ్యుడాయెను. జోగయ్యగారు వెంట
నేమేల్కాంచి, ఆహాహా ! ఏమినాభాగ్యము. సా
క్షాత్ శంకరుడే వచ్చినన్ను ప్రోత్సహించుచుం
డ, స్వామియారాధన, సలుపకమందమతినై నూర
కుండెదనా ? నాధనమంతయు వ్యయపరచి వి
ఖ్యాతిగాంచక ఈ సంసారమునజిక్కి మోహాం
ధుడనై యేమోజేయుచు మోసపోవుచుంటిని.
పరమేశ్వరా ! నీమాయగనుట బ్రహ్మాదులకు సహి
తము వశముగాక నివ్వెరపడి చూచుచుంటిరి.
మృత్యుసంహారా ! నిన్నదెలిసికొనుటకు నేనెంత
వాడ. నాయపరాధములు క్షమించి నన్నొకదా
రిజేర్పుము. సర్వభూతములు నీయందిమిడించు
కొని, చిత్రవిచిత్రగతుల, సృష్టించుచు; గిట్టించు
చు, పవ్వించుచున్నావు. దుఃఖింపజేయుచుంటివి.

ఈ మాయకాయమే స్థిరమని నమ్ముకొను వెర్రిలోకులు, కల్లజగమున కానిపనులు సేయుచు పోవునప్పుడు గట్టిగపోవుగాని పడరాని యిడుములను బడి తినరాని గాసింబొందుచు దిమ్మరులై దిరుగుచుండిరి.

ఇట్టి పరిపరివిధముల నాలోచించుచు, యెప్పుడునయ సగుణానందని గొప్పచెప్పుకొని యుండెను. చేబియ్యం నరసయ్యగారికి స్త్రీపురుషసంతానము తొమ్మండుగురు. వీరిలో జోగయ్యగారు నాల్గవ పుత్రుడు. 1852 వ సంవత్సరమునకు సరియైన పరీధావి నామసంవత్సరములో జోగయ్యగారు జననమొందిరి. వీరికి మంచి ఫలవంతములైన భూములు మెండుగాగలవు. బాల్యము దనుండియు వ్యావహారికమందే బుద్ధిపరిగా జో

నిచ్చుచుండిరి. ప్రథమమున వీరు వెంకటసుబ్బమాంబగారిని వివాహమాడి మహాలక్ష్మమ్మ, లక్ష్మీదేవమ్మ లక్ష్మీనరసమ్మ యను ముగ్గురు పుత్రికామణులను సంతానము బడసిరి. అతిథియభ్యాగతులెవ్వరైనను, వచ్చిరని సంగతులు వినిన మొదు రేగివారిని సత్కరించి పంచభక్ష్యపరమాన్నములతో తృప్తిగాభుజింపబెట్టి; వారికోరికలు నిచ్చుచుందురు.

ఆరాత్రిపరమేశ్వరుడు ముచ్చటించిన వేకువజామునలేచి స్నానసంధ్యానుష్టానములు గావించి పండితుల వెంటనిడుకొని గర్భాలయము ప్రవేశించి యారాధనచేసెట్టి శివలింగకారము జూచి ఖేదపడి యపరాధమును క్షమింపుడని, స్వామివారిని వేడుకొనెను. ఆనాడుపవాసదీక్ష వహించి

ఆలయము మంత్రోదకములచే పరిశుభ్రముగావిం చి మంత్రపఠనలచే నీశ్వరాకారమును పునః స్థాపనజేసెను. ఆదినమే వీధిజూచినను, యేసం దుగాంచినను, బంతులుతీర్చి, కోరిన పిండివంట లతో వేలకొలది ప్రజల కన్నదానము చేసెను. జోగయ్యగారియొక్క దానధర్మములకు భక్తిశ్రద్ధ లకు వేనోళ్ల గొనియాడసాగిరి. అప్పటినుండి యు గర్భాలయముపై గోపురముగట్టుటకు ప్రా రంభించి ధనమన్న సరకుసేయక విరివిగాఖర్చు పెట్టి ఉన్నతమైన గోపురము గణగణమని గంట లుమ్రోగుధ్వజస్తంభమును, శృంగారముగ నిర్మిం చెను. సోమేశ్వరస్వామివారికి ప్రతిదినము నైవే ద్యఫలహారములు, జరుగునట్లు యేర్పాటులు గా వించి ప్రతిసావత్సరము వైశాఖశుద్ధ చతుర్దశిలు

రోజున కల్యాణము జరిగించుచు రథనిర్మితమాల
న్యమగుటఁజేసి స్వామిని వృషభవాహనముపై న
ధిష్ఠించి సూరేగింపు జేయుచుండిరి. రథ, కల్యా
ణమంటపములు లేనిలోపమున మురలయొకనాడు
స్వప్నమున భర్తా? పరిణయమునకు వున్నతాస
నమొకటియు, పున్నమిదినమున తేరుపై నుత్స
వముజరుగునట్లు జేసి సాఫల్యతవు గమ్మని యంత
ర్ధానమందెను. దయూదాన ధర్మములకు పెన్నిధి
యైన జోగయ్యగారు స్వామివారి వాక్యములు
శిరసావహించి 1888 సంవత్సరమున మంటపము
రథ, రథశాలలు పదివేలరూప్యములు వెచ్చించి
పరిపూర్ణకటాక్షమునకు బాత్రులయ్యెను. తరు
వాత గొన్నినెలలకు జోగయ్యగారి ధర్మపత్ని
వెంకటసుబ్బమాంబగారు కైలాస మారోపించిరి

అదిమొదలు నిరంతర మీశ్వర ధ్యానమందే నిమ
గ్నుఁడై సేవజేయుచుండెను. వారిబంధుగులెల్లరు
సుగుణసౌందర్యములకు వర్ణనాతీతయైన అన్నపూ
ర్ణాంబను పరిణయమాడమని కోర విల్లెయని వై
భవోపేతముగా పురిజను లచ్చెరువొందవివాహ
మాడెను. ఏటేట వైశాఖశుద్ధ ఏకాదశిలు మొద
లు పౌర్ణమివరకు జరుగు గొప్ప యుత్సవమునకు
వివిధదేశముల నుండియు, మిన్నగాంచిన సంగీ
తవిద్యాంసులును, మృదంగశిఖామణులును, తర్క
వ్యాకరణ మీమాంసాది పండితులను, కవిరాజ
ఘనులును, యేతెంచి జోగయ్యగారిచ్చు సువర్ణ
పతకములుగొని కీర్తివంతమును గొనియాడుచు
సంతోషమున నివాసములకేగి మరుసటి వత్సర
మెప్పుడువచ్చునాయని యెదురు చూచుచుందురు.

కాశీనుండి రామేశ్వరము వఱకు రామేశ్వరమునుండి కాశీవఱకు గల పుణ్యయాత్రలన్నియు మహాత్ము రు ప్రదక్షిణము జేసెను. పన్నెండువేల ధనము తో నొకసుందరోన్నతమైన సౌధమును గట్టి అతిథి యభ్యాగతులు వచ్చినప్పుడు భోజన విశ్రాంతికై నొకధర్మశాలయు గట్టించెను. కాశీనగరమునుండి పార్వతీయమ్మవారిని గొనివచ్చి దేవాలయమ లో నీశ్వరసన్నిధానమున నిలిపెను. అంత గూడ చాలధనము వ్యయపరచెను 1913 సంవత్సర మున కొందరు యువకు లేతెంచి ఈశ్వరేచ్ఛ గల మహానుభావా ! నీచే సకల దేశములయం దును గొనియాడ బడుచున్నది. నీచేయు స త్కార్యములకు యవతారమూర్తులు సయితము మెచ్చుకొనిరని వింటిమి. మీరు చేయలేనికా

ర్య మొక్కటియైనను లేదు. యజ్ఞయాగాదులు చేసి పూర్వపురుషులవలె యశము సంపాదించు డనికోర జోగయ్యగారు వారివచనములకు సంతుష్టుడై ప్రధమమున సప్తాహమును యజ్ఞమునకు పదివేలకు మించిన ధనవ్యయముజేసి గ్రామమంతయు చలువపందిళ్లు బకిపించి సమస్తజాతు వారికిని షడ్రసోపేతముగా భుజించజేసి సంతోషమున నోలలాడజేసెను. ఆ మహాయజ్ఞమున ఒకవంక తర్కవాదమును మరియొకప్రక్క సంగీతగానము వేరొకచోట రామభజనలు వేదము లుపఠించువారు రామాయణము చదువువారు, వేశ్యాభినయములు, బ్యాండువాద్యములు, వంది మైవారములు సమస్తవిధముల స్వర్గమునకు శేకూ మునకు భేదములేకుండ జేసెను. 1921 సంవత్స

10846